# బాలమిత్ర

## దండమయా!

దండమయా విశ్వంబర
దండమయా పుండరీక దళనేత్రహరి
దండమయా కరుణానిధి
దండమయా నీకు యెపుడు
దండము కృష్ణా!

## అందరం సోదరులం

నారాయణ నారాయణ అల్లా అల్లా
మాపాలిటి తండ్రీ నీ పిల్లలమేమెల్లా

మతమన్నది నా కంటికి మసకైతే
మతమన్నది నా మనసుకు మబ్బైతే
మతం వద్దు గితం వద్దు - మాయా మర్మం వద్దు

ద్వేషాలు రోషాలు తెచ్చేదే మతమైతే
కలహాలు కక్షలు కలిగించేదే గతమైతే
మతం వద్దు గతం వద్దు - మారణ హోమం వద్దు

మతమన్నది గాంధీజీ హితమైతే
మతమన్నది లోకానికి హితమైతే
హిందువులం ముస్లిములం
అందరమూ మానవులం - అందరమూ సోదరులం.



## చేత వెన్నముద్ద

చేత వెన్నముద్ద
చెంగల్వ పూదండ
బంగారు మొలతాడు
పట్టుదట్టి

సందె తాయెతులను
సరిమువ్వ గజ్జెలు
చిన్నికృష్ణా నిన్ను
చేరి కొలతు.